www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 31 అక్టోబర్ 2023





సిఐటియు ఆధ్వర్యంలో 'కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అంగన్‌వాడీ యూనియన్ నాయకులు

సేంద్రీయ రైతులతో టిటిడి ఒప్పందం



రైతులతో సమావేశమైన ఈవో ఎవి ధర్మారెడ్డి, కలెక్టర్ వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

టిటిడి గోశాలలకు అవసరమైన పశుగ్రాసం, భక్తులకు అన్నప్రసాద వితరణకు అవసరమైన కూరగాయలను సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించి టిటిడికి సరఫరా చేసేందుకు రైతులు ముందుకు రావాలని టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని శ్వేత భవనంలో సోమవారం టిటిడి ఈవో, కలెక్టర్ ఆధ్వర్యంలో రైతు సాధికార సంస్థ అధికారులతో, ప్రకృతి వ్యవసాయ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ హైబ్రిడ్ నేపియర్ పశుగ్రాసం, కూరగాయలను టీటీడీకి సరఫరా చేసేందుకు సేంద్రియ రైతులతో బై బ్యాక్ ఒప్పందం చేసుకుంటామన్నారు. టీటీడీ నిర్వహిస్తున్న తిరుపతి, పలమనేరు, నెరబైలు వద్ద గల కమలయ్యగారిపల్లె గోశాలలకు రోజుకు 30 టన్నుల పశుగ్రాసం అవసరమవుతుందన్నారు. ఈ పశుగ్రాసాన్ని సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించాలని, టన్నుకు రూ.2 వేలకు పైగా ధర చెల్లిస్తామని తెలిపారు. రసాయన ఎరువులు వాడకుండా ఘన జీవామృతం, ద్రవ జీవామృతం ద్వారా పండించాలన్నారు. సంవత్సరం పొడవునా పశుగ్రాసాన్ని, కూరగాయలను టీటీడీకి సరఫరా చేసేలా పలువురు రైతులతో ఒప్పందం చేసుకుంటామన్నారు. రైతుల పొలాల వద్దకే వెళ్లి సేకరిస్తామని, రవాణా ఖర్చులు కూడా టీటీడీనే భరిస్తుందని చెప్పారు.తద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం సమకూరుతుందన్నారు. అంతేగాక ఈ రైతులతో సమావేశాలు, విధివిధానాల రూపకల్పన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. పర్యావరణ సమతుల్యం దెబ్బతినకుండా ఉండేందుకు ఆంధ్రప్రదేశ్ లోని పలు గోశాలలను మోడల్ గోశాలలుగా తీర్చిదిద్దేందుకు టీటీడీ చేస్తోందని ఈవో వివరించారు. కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులు తక్కువగా ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో టీటీడీ ముందుకు రావడం సంతోషకరమన్నారు. సేంద్రియ వ్యవసాయ పంటల వల్ల మన భవిష్యత్తుకే కాకుండా రాబోయే తరాల వారికి కూడా మంచి చేసిన వారమవుతామని, భక్తులకు ఆరోగ్యకరమైన, శ్రేష్ఠకరమైన భోజనాన్ని అందించినవారమవుతామని చెప్పారు. ఒకసారి టీటీడీతో ఒప్పందం కుదుర్చుకుంటే పశుగ్రాసాన్ని, కూరగాయలను నిరంతరాయంగా అందించాల్సి ఉంటుందన్నారు. తద్వారా రైతు కుటుంబాలకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని వివరించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ద్వారా ఈ విషయానికి సంబంధించి త్వరలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ విధానం విజయవంతమైతే దేశంలోనే ఇదొక గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని తెలియజేశారు. గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ రెడ్డి మాట్లాడుతూ టీటీడీ గోశాల ఆధ్వర్యంలో రైతుల కోసం చేస్తున్న సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ సమావేశంలో టీటీడీ జెఈఓ సదా భార్గవి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రసాద్ రావు, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్లు షణ్ముగం, వాసు, తిరుపతి జిల్లాలోని చుట్టుపక్కల మండలాల నుంచి విచ్చేసిన రైతులు పాల్గొన్నారు.



కుప్పం సిడిపిఒపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

కుప్పం అంగన్‌వాడి ప్రాజెక్టులో నిత్యం అంగన్‌వాడీలను వేధిస్తున్న సిడిపిఒపై చర్యలు తీసుకోవాలని సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు, అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే లలిత, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రమీల మాట్లాడుతూ కుప్పం ప్రాజెక్టు అధికారి తమ సమస్యలను పరిష్కరించకుండా తమపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందన్నారు. గత నెల 25న చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంలో కుప్పం నుంచి అందరూ బయలుదేరి వెళ్లగా మధ్యలో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. ఈ అరెస్టులకు నిరసనగా 25న కుప్పంలో రాస్తారోకో నిర్వహించి కుప్పంలో ఉన్న ఎమ్మెల్సీ శ్రీకాంత్ కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లగా ఇదే అదునుగా చూసి పార్టీ మీటింగ్ కు అంగన్వాడీలు వెళ్లారని షోకాజ్ నోటీసులు ఇచ్చారన్నారు. సమాధానం ఇచ్చినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే 50 మందికి వేతనాల కోత విధిస్తూ, ఇద్దరు నాయకులను విధుల నుంచి తొలగిస్తున్నట్లు నోటీసులు పంపారన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని తప్పుడు పద్ధతిలో వేధింపులకు గురిచేస్తున్న కుప్పం ప్రాజెక్టు అధికారిపై చర్యలు తీసుకోకపోతే జిల్లా, రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తీసుకెళ్తామని హెచ్చరించారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి

తమ తండ్రి నుంచి, సంక్రమించిన వ్యవసాయ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని కబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని పెనుమూరు మండలం కలికిరి గొల్లపల్లికి చెందిన బాధితులు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ సగిలి షన్మోహన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాధిత సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ కలికిరి గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నంబర్ 10/1 కి సంబంధించిన 3.61 సెంట్ల భూమిని తమ గ్రామానికి చెందిన మురళి, జగన్నాథం, మారకొండయ్య, లోకేష్ , చలపతి, రామమూర్తి, వెంకటేష్ అక్రమంగా కబ్జాకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు చెందిన భూమిపై 2021 నుంచి ఇప్పటి వరకు చిత్తూరు, జాయింట్ కలెక్టర్, రాష్ట్ర హైకోర్టులో కేసులు నడుస్తున్నాయని తెలిపారు. భూమిలోకి ఎవరు ప్రవేశించకుండా ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చినా రాజకీయ నాయకుల అండదండలతో... పెనుమూరు మండల తాసిల్దార్, మండల పోలీసు అధికారులు సైతం కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారన్నారు. తమ భూమిని జెసిబితో చదును చేస్తూ అక్రమంగా కబ్జాకు పాల్పడుతున్నారని, కోర్టు ఉత్తర్వుల మేరకు తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు.

'స్పందన'కు 347 అర్జీలు

స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే స్పందనలో భాగంగా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, జడ్పీ సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి తో కలసి అర్జీలను స్వీకరించారు. మొత్తం 347 అర్జీలు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవే 258 ఉండటం గమనార్హం.

గ్రామీణ ప్రజల జీవన ప్రతిబింబం 'రాసాని'

ప్రజాశక్తి - క్యాంపస్



రాసాని రచనలపై సమీక్ష

గ్రామీణ ప్రజల జీవన కథా చిత్రం రాసాని నవలల్లో కనిపిస్తుందని రిజిస్ట్రార్ ఆచార్య హుస్సేన్ అన్నారు. ప్రసిద్ధ కథా, నవల, నాటక రచయిత డా. విఆర్.రాసాని ఇటీవల ముద్రించిన "వొలికలబీడు, మట్టిబతుకులు, ఆదియోధుడు" అనే నవలల పరిచయ కార్యక్రమం సోమవారం ఎస్వీ యూనివర్సిటీ గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మహ్మద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అట్టడుగు జాతుల జీవితాలను గురించి నవలలు రాసిన అరుదైన రచయిత రాసాని అని కొనియాడారు. సభాధ్యక్షులు మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో గురజాడ, శ్రీపాద, చలం. కొ.కు. రావిశాస్త్రి, మధురాంతకం రాజారాం లాంటివారిలా ఈకాలంలో తెలుగు సాహిత్యంలో రాసాని నిలిచిపోతారని, ఎవరూ స్పశించని ఇసుళ్లు పట్టేవారి గురించీ, నక్కల వాళ్లు, ఎలుగొడ్లవారు యానాదులు వంటివారి గురించి అరుదైన సాహిత్యాన్ని రాశారని, ఇప్పుడు కాటికాపర్ల గురించి రాశారన్నారు. ఆచార్య కొలకలూరి మధుజ్యోతి "వొలికలబీడు" నవల గురించి మాట్లాడుతూ స్మశానం పైన బతికే కాటికాపర్ల గురించి ఇంతవరకు ఎవరూ రాయిని విధంగా ,శవదహన ఆచారాలు అక్కడా కనిపించే కులాధిపత్యధోరణులు, తాత్విక చింతనలు, నిలువెల్లా మానవత్వం నిండిన కాటికాపర్ల గొప్పతనాలు, వారిపేదరికం, వారిలోనూ కాలానిక ను గుణంగా వచ్చిన చైతన్యాన్ని ఈ నవల నిండా ఆవిష్కరించడిందని చెప్పారు. డా. పిసి.వెంకటేశ్వర్లు "ఆదియోధుడు" నవలను సభకు పరిచయం చేశారు. అందరూ దేవుడిగా కొలిచే శ్రీకష్ణుడిని సుస్థిర,సువిశాల సామ్రాజ్యస్థాపకుడిగా,బహుముఖ ప్రజ్ఞావంతుడిగా ,మనుషులను మానసిక బానిసలుగా మార్చేసే మనువాదనిరోధకడిగా ఈ నవలలో ఎలా చిత్రంప బడ్డాడో వివరించారు. ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ "మట్టి బతుకులు" నవలలో మట్టిపనులుచేస్తూ, పందుల్ని మేపే వడ్డి బోయల కులంలోని బసివిని దురాచారానికి బలైపోయే ఆడవారి గురించీ, భూస్వాముల దౌర్జన్యాల వైనాన్ని గురించీ ఆలోచనాత్మకంగా చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కే.సురేంద్రబాబు, జి.గోపాలయ్య, కష్ణస్వామిరాజు, ఆకుల మల్లేశ్వరరావు, కలువగుంట, వి.షణ్మగం, సాకం నాగరాజు, యువశ్రీ, జి.యస్ ప్రసాద్, కొత్వాలు అమరేంద్ర పాల్గొన్నారు.

ఆర్టీసి డ్రైవర్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

చిత్తూరుఅర్బన్: ఏ పీ ఎస్ ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై కావలిలో దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు మాట్లాడుతూ ఏపీఎస్‌ఆర్టీసీ విభాగంలో డ్రైవర్గా పనిచేస్తున్న రామ్ సింగ్ విధి నిర్వహణలో ఉండగా దారి కల్పించాలని హారన్ కొట్టినందుకు కావలిలోని అధికార పార్టీకి సంబంధించిన కొంతమంది బస్సును ఆపి డ్యూటీలో ఉన్న డ్రైవర్ని కిందికి దౌర్జన్యంగా దించి నడిరోడ్డులో పిడుగుద్దులతో, కాళ్ళతో తన్ని స్పృహ తప్పేలా చేశారన్నారు. పోలీసులు కొంతమందిని మాత్రం అరెస్టు చూపించి దీనికి ముఖ్య కారుకులైన వారిని అరెస్టు చేయకపోవడం శోచనీయం అన్నారు. వెంటనే సంఘటనకు ముఖ్య కారకుడైన సూత్రధారిని అరెస్టు చేసి డ్రైవర్ రామ్ సింగ్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి -చిత్తూరు

ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణ పురోగతి లో కంప్లీషన్ స్టేజిలో ఉండిఫినిషింగ్ స్టేజ్ లో ఉన్న వాటిని ఈనెల 5 తేదీ పూర్తిగా పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పిఆర్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల పురోగతి, స్వామిత్వ, జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.. గ్రామసచివాలయాలు- 45, రైతు భరోసా కేంద్రాల -37, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ - 44 భవనాలను అప్పగించాలన్నారు.వీటి నిర్మాణ పురోగతికి భవనాల వారీగా సంబంధిత ఈ లు డి ఇ లు నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తి చేసి అప్పగించే దిశగా పిఆర్ ఇంజనీర్లు పనిచేయాలని ఆదేశించారు..

స్వామిత్వాకు సంబంధించి జిల్లాలో 101 గ్రామాలకు మ్యాపులు అందగా, రెండు డిపాపులేటెడ్ గ్రామాలుఉన్నందున ,99 గ్రామాలలో సర్వే నిర్వహించగా గ్రౌండ్ ట్రూథింగ్ 46 గ్రామాలలో పూర్తి కాగా,53 గ్రామాలలో ప్రోగ్రెస్ లో కలదని, గ్రౌండ్ వ్యాలీడేషన్ 33 గ్రామాలలో పూర్తి కాగా, 13 నోటిఫికేషన్ 30 గ్రామాలలో ఇవ్వడం జరిగిందని, ఇందులో 25 గ్రామాలకు ఫైనల్ ఆర్ ఓ ఆర్ చేయడం జరిగిందని, ఎటువంటి తప్పులకు తావు లేకుండా ఈ ప్రక్రియను పగడ్బందీగా చేయాలని డిపిఓను ఆదేశించారు.

జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ కొళాయి కనెక్షన్ కు సంబంధించి ఈ సంవత్సరానికి జిల్లాకు కేటాయించిన లక్ష్యం 15,709. ఇందులో ఇప్పటివరకు 2,984 పూర్తిగా మిగిలిన లక్ష్యాన్ని డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలని ఆర్ డ బ్ల్యూ ఎస్ ఎస్ ఈ ని కలెక్టర్ ఆదేశించారు.. ఈ సమావేశంలో పి ఆర్ ఎస్ఈ చంద్ర శేఖర్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ ,డ్వామా పిడి గంగా భవాని, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈ విజయ్ కుమార్ పాల్గొన్నారు..

'ఆలయ దర్శిని' సరికొత్త టూర్ ప్యాకేజ్

ప్రజాశక్తి - తిరుపతి(మంగళం)

ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అనుబంధ సంస్థగా ఏపీటీడీసీ ఆలయ దర్శని పేరుతో సరికొత్త టూర్ ప్యాకేజీలను యాత్రికులకు అందిస్తోంది. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే యాత్రికులకు స్థానికలయాలను అతి తక్కువ ధరలతో సందర్శించే సువర్ణ అవకాశం కల్పిస్తోంది. ఈ టూర్ ప్యాకేజీ వివరాలు తెలియజేస్తూ ఏపీ టీడీసీ ఉద్యోగులు తిరుపతిలోని పలు ఆలయాలు, పార్కులు, వివిధ రద్దీ ప్రదేశాల్లో కరపత్రాలను పంపిణీ చేస్తూ స్థానిక ప్రజలకు, యాత్రికులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం తిరుపతి మున్సిపల్ ప్రకాశం పంతులు పార్కు వద్ద వాకర్స్ కు కరపత్రాలు పంపిణీ చేశారు. రిజర్వేషన్ సౌకర్యం కొరకు 08772289123 9848007033 నంబర్లను యాత్రకు అందుబాటులో ఉంచారు. ఈ సదవకాశాన్ని తిరుమల తిరుపతి సందర్శనకు విచ్చేసే యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ టూరిజం డివిఎం గిరిధర్ రెడ్డి కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో రాజు, దామోదర్, ప్రేమ్, శేఖర్, గాంధీ, చంద్రకాంత్ పాల్గొన్నారు.



నింద్రలో ఫ్యాక్టరీ వద్ద రైతులతో నిరసన

ఫైనాన్స్ కంపెనీ అడ్వకేట్‌ను అడ్డుకున్న రైతులు


ప్రజాశక్తి - పిచ్చాటూరు

నేతమ్స్ సుగర్ ఫ్యాక్టరీ రైతులకు చెల్లించాల్సిన రూ.36 కోట్లను తక్షణమే వేలం వేసి చెల్లించాలని ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం చిత్తూరు జిల్లా నింద్ర మండలంలోని నేతమ్స్ సుగర్ ఫ్యాక్టరీ రైతులకు చెల్లించాల్సిన బకాయిలను నాలుగేళ్లుగా చెల్లించకుండా, ఫ్యాక్టరీని వేలం వేయకుండా ఫైనాన్స్ కంపెనీ ద్వారా కోర్టుకెళ్లి స్టే తెచ్చి స్వాధీనం చేసుకోవాలని చేసిన ప్రయత్నాన్ని చెరకు రైతులు అడ్డుకున్నారు. 'గో బ్యాక్ అడ్వకేట్ కమిషన్, రైతుల బకాయిలు తక్షణం చెల్లించాలి' అంటూ నినాదాలు చేశారు. దాసరి జనార్ధన్ మాట్లాడుతూ రైతుల బకాయిలు చెల్లించకుండా, సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం జల్సా చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర

బకాయిలు తక్షణం చెల్లించాలి

ప్రభుత్వానికి చెరకు రైతుల బకాయిల పట్ల చిత్తశుద్ధి ఉంటే బకాయిలను తక్షణం ఫ్యాక్టరీ వేలం వేసి చెల్లించాలన్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారులు రైతుల బకాయిల గురించి పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రైతుల బకాయిలు చెల్లించేంత వరకూ పోరాడుతూనే ఉంటామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో చెరకు రైతుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణరెడ్డి,ఆవుల శ్రీనివాస్ యాదవ్, రైతులు రఘునాథరెడ్డి, సుదర్శననాయుడు, రాజగోపాల్ పాల్గొన్నారు. సిఐ వాసంతి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఫైనాన్స్ కంపెనీ కమిషన్ న్యాయవాది చేసేది లేక వెనుదిరిగారు.

విద్యార్థులు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి



చిత్తూరుఅర్బన్: విద్యార్థులు సామాజిక బాధ్యతతో కలిగి ఉండాలని కేఎన్ఆర్ తిరుమల ఇన్ ఎఫ్ ఆర్ ఏ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత కృష్ణారావు అన్నారు. తమ సంస్థ నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాణిపాకంలో నిర్మించిన వెస్ట్రన్, ఇండియన్ టాయిలెట్స్ ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే సేవా దక్పథం చిన్నతనం నుండి అలవర్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. మరో అతిథి మేఘన సీనియర్ ఎగ్జిక్యూటివ్ మాట్లాడుతూ బాలికలు క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ నాయుడు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కేఎన్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారం ఎప్పటికీ మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ తిరుమల ఇంటర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ నాగరాజు, సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు సోమశేఖర్ నాయుడు, సురేంద్ర బాబు, సురేష్ బాబు పాల్గొన్నారు.

రాంబాబు కుటుంబాన్ని ఆదుకోండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో పని ఒత్తిడి కారణంగా ఇటీవల మతి చెందిన డ్రైవర్ బత్తల రాంబాబు కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు తురక అమరనాథ్ వద్దెర డిమాండు చేశారు. మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో సూపర్ వైజరు మారయ్యను కలసి వినతిపత్రం సమర్పించారు. ఆర్టీసీ డిపోలో కార్మికుల సమస్యలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో ఉద్యోగులపై తీవ్రమైన పనిభారం మోపుతున్నారన్నారు. ఆర్టీసీ డ్రైవరు బత్తల రాంబాబు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని చెప్పారు. అయినా అతనికి సెలవులు మంజూరు చేయకుండా డిపో యాజమాన్యం పనిభారం మోపారన్నారు. బత్తల రాంబాబు కుటుంబానికి రావాల్సిన సదుపాయాలు వెంటనే మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా రాంబాబు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండు చేశారు. లేదంటే శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. రాంబాబు కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఇంచార్జ్ లు వెంబడి రాధాకష్ణ, పులి కుంట్ల గోపి మాదిగ, అధ్యక్షుడు వేలూరు రాజేంద్ర మాదిగ పాల్గొన్నారు.

మొక్కల వ్యాధికారకాలలో వైవిధ్యత గుర్తించాలి

క్యాంపస్ : ఆహార భద్రతకై మొక్కల వ్యాధికారకాలలో వైవిధ్యత గుర్తించడం చాలా అవసరమని విసి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి పేర్కొన్నారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో ప్లాంట్ పెథాలజీ విభాగంలో జాతీయ వ్యవసాయ ఉన్నత విద్య ప్రాజెక్ట్ సంస్థాగత అభివద్ధి ప్రణాళికలో భాగంగా ఆరు రోజులు పాటు అధ్యాపకులకు, పీజీ విద్యార్థులకు నిర్వహించనున్న ప్రయోగాత్మక శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో ఆహార భద్రత సాధించాలంటే వ్యాధికారకాల వైవిధ్యతను గుర్తించి నిర్ధారించడం ఎంతైనా అవసరం అని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ బోర్డు మెంబర్ డాక్టర్ పి.వి.సత్యగోపాల్, వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి, పరిశోధన సహసంచాలకులు ప్రాంతీయ పరిశోధనా స్థానం తిరుపతి డాక్టర్ సి. రమణ, ప్లాంట్ పెథాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం.రెడ్డి కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐదు రాష్ట్రాల నుండి తొమ్మిది విశ్వవిద్యాలయాల నుండి విచ్చేసిన ట్రైనీలు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ గొప్ప మానవతావాది సర్ హెన్రీ డ్యూనెంట్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చిత్తూరు జిల్లా శాఖ కార్యాలయ ఆవరణంలో సిబ్బంది అధ్వర్యంలో అంతర్జాతీయ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు సర్ హెన్రీ డ్యూనెంట్ 113 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యాలయం డాక్టర్ విజయ్ కుమార్ , కార్యదర్శి సహదేవ నాయుడు, ఏ.వో.గోపి, ఫీల్డ్ ఆఫీసర్ చిరంజీవి ,ఏ.ఆర్.టి విభాగం డాక్టర్ రాజన్న పాల్గొన్నారు

స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

చిత్తూరుఅర్బన్: సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులను జిల్లా ఎస్పి రిషాంత్‌రెడ్డి స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 26 ఫిర్యాదులు అందాయి. కుటుంబ తగాదాలు - 3, వేధింపులు - 6, ఇంటి తగాదాలు - 3, భర్త వేదింపులు - 3, భూ తగాదాలు - 8, ఆస్తి తగాదాలు - 3 ఉన్నాయి.

'జగనన్నకు చెబుదాం' అర్జీలను పరిష్కరించండి

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంలో మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీలు మరింత చొరవ తీసుకొని నాణ్యతతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓ లు మండల స్థాయి అధికారులతో జగనన్నకు చెబుదాం స్పందన, ఏపీ సేవా, మీసేవా, ఓ టి ఎఫ్ పేమెంట్స్ పెండింగ్, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, సంక్షేమ వసతి గృహాల తనిఖీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ కి వెళ్ల కుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. 31న జాతీయ ఐక్యతా దినం ను మండల స్థాయిలో నిర్వహించాలని, భారత ప్రథమ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవం ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓప్రభాకర్ రెడ్డి, హౌసింగ్, డిఆర్‌డిఏ, డ్వామా పీడీలు పద్మనాభం, తులసి, గంగాభవాని, రాధమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ఎస్వీయూలో ప్రాచీన కోర్సులు కనుమరుగు

గొడ్డలి పెట్టుగా విభాగాల విలీన ప్రక్రియ



ప్రజాశక్తి - క్యాంపస్

ఉన్నత విద్యా మండలి అసంబద్ధ నిర్ణయాల వల్ల శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ప్రాచీన కోర్సులు కనుమరుగవుతున్నట్లు ఆయా విభాగాల పరిశోధకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వర్సిటీ స్థాపించినప్పుడు ఏర్పాటు చేసిన కొన్ని ప్రాచీన కోర్సులు కనుమరుగు కానుండడంతో పరిశోధకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు, యూజీసీ అనుమతిలేని కోర్సులకు పోస్టులు కేటాయించడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్ట్స్ విభాగంలో చాలా కోర్సులను మెర్జి చేయడం లేదా దూరవిద్య విభాగానికి తరలించడం వివాదాస్పదంగా మారింది. ఎన్నో సంవత్సరాలుగా యూనివర్సిటీనే నమ్ముకొని ఇక్కడ పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్లు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఎస్వీయూలోని జనాభా విద్య విభాగంలో ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ఆ విభాగానికి లేకుండా చేశారు. ఉమెన్ స్టడీస్ సబ్జెక్టును పాపులేషన్ లో విలీనం చేయడం వల్ల పాపులేషన్ లో పూర్తిగా ఉద్యోగాలు లేకుండా చేశారు. ఈ విభాగం 1973వ సంవత్సరంలో ఏర్పడినది. అప్పట్నుంచి కొన్ని వేల మందికి విద్యా ఉపాధిని అందించినది. ఈ విభాగంలో మొత్తం 110మంది విద్యార్థులు పిహెచ్డీలు చేశారు. ఈ సంవత్సరంలో విభాగపు స్వర్ణోత్సవాలను జరుపుకుంది. అయితే 2009లో ఏర్పడిన ఉమెన్ స్టడీస్ ను ఈ విభాగంలో విలీనం చేయడం ద్వారా ఉన్న పోస్టులను ఆ విభాగానికే కేటాయించి పాపులేషన్‌కు అన్యాయం చేశారని వాపోయారు. అయితే ఉమెన్ స్టడీస్ కు యు జి సి అప్రూవల్ లేదు. అది ఒక ఎక్స్టెన్షన్ ప్రోగ్రాం మాత్రమే. యూజీసీ గుర్తింపు లేని సబ్జెక్టుకు ఎస్వీయూ ఉన్నతాధికారులు పోస్టులను కేటాయించడం ఎంతవరకు సమంజసం అని పరిశోధకులు ప్రశ్నిస్తున్నారు. పాపులేషన్ విభాగం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తప్ప ఆంధ్రప్రదేశ్లో మరెక్కడా లేదు. రాబోవు నోటిఫికేషన్ లో ఈ పోస్టులను పాపులేషన్ లో పిహెచ్డి చేసిన వాళ్లకే కేటాయించాలని అక్కడ విద్యార్థులు, పరిశోధకులు కోరుతున్నారు.

గ్యాస్ సిలిండర్‌కు దరఖాస్తులు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: నూతన గ్యాస్ సిలిండర్‌కు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు బాబురెడ్డి కోరారు. సోమవారం ఆయన మట్లాడుతూ కొత్త రేషన్‌కార్డు మంజూరైన వారికి అవకాశం ఉందన్నారు. 18ఏళ్ల పూర్తయిన కుటుంబ సభ్యులు ఆధార్‌కార్డు, ఆధార్‌కు లింక్ అయిన బ్యాంకు ఖాతా బుక్కు, ఫోన్ నెంబరు, 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో స్థానిక మొగిలీశ్వర గ్యాస్ ఏజన్సీ వద్ద సంప్రదించాలన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 08573-282888, 9908153218, 9030463434 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

వైఎస్సార్ బీమా అందజేత



బీమా నగదును అందజేస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి-సోమల: మండలంలోని తమ్మినాయునిపల్లి పంచాయతీ వలంటీర్ గంగాధర్ ఆకస్మిక మృతి చెందిన విషయం విధితమే. సర్పంచ్ సురేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం, వీఆర్‌వో జీవనజ్యోతిలు రూ. 10వేల వైఎస్సార్ బీమా సాయాన్ని వలంటీర్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

నేడు వాహనాల వేలం



ఎస్ఐ మోహన్‌కుమార్

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మద్యం అక్రమ రవాణా కేసులో పట్టుబడిన వాహనాలకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఎస్ఐ మోహన్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మట్లాడుతూ ఎక్సైజ్ కేసులో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలు, కారుకు మంగళవారం నిర్వహి సామన్నారు. ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు గంగవరం పోలీస్‌స్టేషన్‌లో మధ్యా హ్నం 12గంటలకు వేలం పాట ఉంటుందన్నారు. పాటదారులు పాల్గొనాని సూచించారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ మారుతి

ప్రజాశక్తి-సోమల: ప్రతి ఒక్కరూ పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ మారుతి అన్నారు. సదుం మండలంలోని కంభంవారిపల్లి పంచాయతీ గాండపల్లి దళితవాడలో పౌరహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్మశాన వాటిక ఆక్రమణకు గురవుతోందని, పల్లెకు దారి సమస్య ఉందని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను పరిష్కరిస్తామని ఆర్ఐ ఫణికుమార్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విఆర్‌వో జ్యోతి, సర్వేయర్ మధు, అంబేద్కర్ దళిత సంఘం గౌరవ అధ్యక్షులు సీతాపతి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న డివైఈవో

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: విద్యార్థులకు పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించాలని చిత్తూరు డిప్యూటి డివైఈవో చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని 49కొత్తపల్లిమిట్ట జెడ్పి ఉన్నత పాఠశాలను ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా పాఠశాలలోని ల్యాబ్‌ను, తరగతి గదులను ఆయన పరిశీలించారు. అర్థవంతమైన విద్యా బోధనతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. త్వరలో రాష్ట్రంలోని నిపుణులు పాఠశాలను సందర్శిస్తారని వివరించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. పాఠశాల హెచ్ఎం శాంతి, ఉపాధ్యాయులు షణ్ముగం, బండి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం'పై సమీక్ష

ప్రజాశక్తి-సోమల: మండలంలో నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ద్వారా వచ్చిన వినతుల పురోగతిపై మంగళవారం రివ్యూ నిర్వహించనున్నట్లు ఎంపిడివో నాగరాజు తెలిపారు. గత నెల 13న మండలంలో వివిద సమస్యలపై ప్రజల నుంచి విన్నపాలు అందగా, వాటి పురోగతిపై అన్ని శాఖల అధికారులతో ఎంపిడివో కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తామన్నారు.

విద్యార్థినులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు



ప్రజాశక్తి-నగరి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైద్య సిబ్బంది విద్యార్థినులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సోమవారం మహిళా సాధికారకతశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 120మంది విద్యార్థినులకు రక్త పరీక్షలు, ఐరన్, కాల్షియం, జింక్, బీకాంప్లెక్స్, పారాసిటమాల్, పేనాటాక్ మాత్రలు, శానిటరీ ప్యాడ్స్‌ను ఉచితంగా అందించారు. విద్యార్థినుల ఆరోగ్యానికి తీసుకోవలసిన పోషకాహారం గురించి వివరించారు. శరీరంలో హిమోగ్లోబిన్ పెంచుకోవడానికి ఆకుకూరలు, పళ్లు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.భాస్కర్‌రాజు, మహిళా సాధికారత విభాగం కౌన్సిలర్ ఇందిరాప్రియదర్శిని, అధ్యాపకులు భాస్కర్‌రాజు, అరుణకుమార్, పంకజ, సుహాసిని, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్ఏఎస్ పరీక్షల నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-సోమల:

విద్యార్థులకు నవంబరు 3న నిర్వహించబోయే ఎన్ఏఎస్ పరీక్ష నిర్వహణకు సంబ ంధించి సోమవారం ఉపాధ్యాయులు శిక్షణ కార్య క్రమాన్ని న్విహించారు. కార్యక్రమానికి ఎంఈవో శివ రత్నమ్మ పాల్గొన్నారు. 3, 6, 9 తరగతుల విద్యార్థులు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షకు సంబంధించి ట్రైనింగ్ క్లాసులు నిర్వహించారు.

బైరెడ్డిపల్లి: విద్యాశాఖ అధికారులు సాయి లీల, సుబ్రమణ్యం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇన్విజిలేటర్లకు పలు సూచనలు చేశారు.

సమస్య తీరక.. గత్యంతరం లేక..



వ్యవసాయవ్యవసాయ బోర్లలో నీరు తెచ్చుకుంటున్న మహిళలు

ఆ గ్రామానికి నీటి కష్టం వచ్చింది. ఊరికి వచ్చే పైపు లైన్‌లో చెత్త పేరుకుపోవడంతో నీళ్లు నిలిచిపోయాయి. పైపులు మరమ్మత్తులు చేయకపోవడంతో సమస్య తలెత్తింది. గత్యంతరం లేక గ్రామస్తులు పంట పొలాల బాటపట్టారు. బిందెలతో నీళ్లు తెచ్చుకొంటూ కాలం నెట్టుకొస్తున్నారు. ఒకటి, రెండు వారాలు కాదు.. రెండు నెలలుగా ఇదే పరిస్థితి. ప్రజాప్రతి నిధులకు, అధికారులకు మొరపెట్టుకున్నా.. పరిష్కారం దొరకలేదు. ఇదీ సోమల మండలం అడుసుపల్లి గ్రామం నజంపేట దళితవాడ కుటుంబాల పరిస్థితి. పొలాల గట్లపై నుంచి మహిళలు బిందెలతో వస్తున్న ఆ చిత్రం సోమవారం ప్రజాశక్తి కెమెరాకు చిక్కింది. వారిని విచారించగా.. రెండు నెలలుగా నీళ్లు రాకపోవడం ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సరఫరా ఆగిపోవడంతో కూలీ పనులు మానుకొని వ్యవసాయ బోర్లలో నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపరించిందని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. - ప్రజాశక్తి-సోమల

సంక్షేమ పథకాలు పేదలకు వరాలు

- ఎమ్మెల్యే వెంకటే గౌడ



ప్రజాశక్తి-వి.కోట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు వరం అని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మండలంలోని జవనపల్లి సచివాలయ పరిధిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. నక్కనపల్లి, చింతలగుంట, ఎగువపల్లి మావత్తూరు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రజా సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించమని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని 90శాతం నెరవేర్చామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర జరగని అభివృద్ధి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అవినీతికి తావు లేకుండా వ్యవస్థల్లో పారదర్శకత తీసుకొచ్చామని స్పష్టం చేశారు. గ్రామాల్లో పూర్తి స్థాయిలో సిమెంటు రోడ్లు పూర్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపిపిలు లక్ష్మణ్‌రెడ్డి, తమీంఖాన్ స్థానిక సర్పంచ్ భారతమ్మ, జిల్లా పరిషత్ సలహా దారులు గౌస్, అమర్నాథ్, రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్:

తిరుపతి నగరంలో జరుగు తున్న అభివృద్ధి పనుల్లో ఆలస్యం వద్దని, నిర్మాణంలో వున్న కనెక్టివిటి రోడ్ల పనులను, కృష్ణమనాయుడి కుంట ఆధునీకరణ పనులను సోమవారం పరిశీ లిస్తూ పనులను వేగవంతం చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో కొన్ని కనెక్టివిటి రోడ్లను తీసుకురావడం ద్వారా ప్రజలకు సౌకర్యవంతంగా వుంటుందని, అందులో భాగంగా అలిపిరి రోడ్డు మునిసిపల్ హైస్కూల్ గ్రౌండ్ నుండి సింగాలగుంట, గిరిపురం, చెన్నారెడ్డి కాలనీ, ఓల్డ్ మెటర్నటీ రోడ్డును కలుపుతూ ఒక కనెక్టవిటి రహదారిని మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తీసుకొస్తున్నామన్నారు. చెన్నారెడ్డి కాలనీలో పురాతనమైన కృష్ణమనాయుడి కుంట పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, పురాతన కట్టడాలను సంరక్షించి ఆధునికరణ చేయాలనే లక్ష్యంతో ఆ కుంటను ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, నాయకులు బసవ బాలసుబ్రమణ్యం, కట్టా గోపి యాదవ్, బొగ్గుల వెంకటేష్, అనీల్ కుమార్ పాల్గొన్నారు.

పార్కులు పరిశుభ్రంగా వుండాలి: కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్:

తిరుపతి నగరంలోని మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహణలో వున్న పార్కులు పరిశుభ్రంగా వుండేలా తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన లో కమిషనర్ హరిత అర్జీలను స్వీకరించగా, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పాల్గొన్నారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్ కు 22, స్పందనకు 26 పిర్యాధులు అందగా, వాటిలో ముఖ్యంగా తిరుపతి ప్రకాశం పార్క్ లో బాత్రూములు సరిగా లేవని, నీరు ఎప్పుడు లీక్ అవుతోందదనే ఫిర్యాదుపై కమిషనర్ స్పందిస్తూ సరి చేయించాలని అధికారులకు సూచిస్తూ ప్రతి పార్కును పరిశీలించి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. ఎస్వీ మెడికల్ కళాశాల లోపల ఆరు చోట్ల స్పీడు బ్రేకర్లు వేయించాలని, భవాని నగర్ నందు రోడ్డు వేసేందుకు ఇసుక, గులక వేసేసి పనులు చేయడం లేదని, శివజ్యోతి నగర్లో ఎస్.వి.ఎస్ అపార్టుమెంట్ పక్కన గల మునిసిపల్ స్థలంలో చెత్తా చెదారంలో పాములు వస్తున్నాయని, అపరిశుభ్రంగా వుందని, శుభ్రం చేయించాలని, తుంబువాని గుంట స్కూల్ వద్ద గల బ్రిడ్జ్ వద్ద మురికి నీటికి అడ్డంగా చెత్త పేరుకుపోతోందని, కొన్ని ఏరియాల్లో డ్రైనేజి సమస్యలపై వచ్చిన పిర్యాధులపై కమిషనర్ స్పందిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని తిరుపతి కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, సిటీ ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, వెటర్నరీ ఆఫిసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, సూపరింటెండెంట్లు, డిఈలు, ఆర్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకే టిడిపి, జనసేన పొత్తు: హరిప్రసాద్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వా మ్య పరిరక్షణ కోసమే టిడిపితో జనసేన పొత్తు పెట్టుకుందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం టిడిపి చిత్తూరు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన టిడిపి, జనసేన సమన్వయ కమిటీ సమావేశానికి పార్టీ పరిశీలకుల హోదాలో బోలిశెట్టి సత్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్‌లు కూడా వేయనీయకుండా అడ్డుకున్నారని, ఆ ఎన్నికల్లో వైసిపి నైతికంగా ఓడిపోయిందన్నారు. టిడిపి పోటీ చేసి ఉంటే వైసిపి శక్తి ఏంటో జగన్ కు అర్థమై ఉండే దన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన సమన్వయంతో పనిచేస్తే వైసీపీకి ఒక్క సీటు కూడా రాదన్నారు. ఉమ్మడి అభ్యర్థులను గెలిపించు కునేందుకు రెండు పార్టీల నేత లు శక్తివంచన లేకుండా కృషి చేయా లన్నారు. జనసేన జిల్లా అధ్యక్షు లు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం లోకొచ్చాక మహిళలకు రక్షణ, యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయన్నారు. జగన్ కు అధికారం మీద ఉన్న శ్రద్ధ పాలనపై లేదన్నారు. ప్రకృతి వనరు లతో పాటు రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నాడని, ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ ఓట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కిరణ్, దినేష్, యుగంధర్, వినుత, సుభాషిని, కీర్తన, కవిత, వనజ పులివర్తి నాని, మాజీ మంత్రి అమరనాధ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, శంకర్ యాదవ్, పరసారత్నం, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, రాష్ట్ర డిసిప్లనరీ సభ్యులు పిఎస్ మునిరత్నం, చిత్తూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పాల్గొన్నారు.

యస్‌టి కాలనీలో పౌరహక్కుల దినోత్సవం

ప్రజాశక్తి-తడ: వేనాడు గ్రామములోని ఆలపత్రి యస్ టి కాలనీ నందు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దారు కటారి జయ జయ రావు, రామాపురం పి హెచ్ సి డాక్టర్ మస్తాన్, ఏ పి యమ్ రాజా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వి ఆర్ ఓ ప్రసాద్, ఏ ఎన్‌యం లు, సర్పంచ్ కటారి అన్నపూర్ణ, యం పి టీ సి కె. నదియా హాజరయ్యారు. తహశీల్దారు కటారి జయ జయ రావు పౌర హక్కుల గురించి అవగాహన కల్పించి వారి నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు అన్ని డిపార్టుమెంటు వారు ఏమి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.

జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందాం: వైసిపి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని ఆ పార్టీ నాయకురాలు బియ్యపు పవిత్ర కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో నాలుగు మండలాల వైసీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యపు పవిత్ర మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతివైపుకు పరుగులు తీస్తున్న జగన్మోహన్ రెడ్డి అవసరం ఉందన్నారు. నవరత్నాల ద్వారా ఎన్నో పథకాలను జగనన్న ప్రజలకు అందజేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ప్రజల వద్దకు వెళ్లి జగనన్న ఆవశ్యకతను వివరించి వైసీపీని గెలిపించాలన్నారు. జగనన్న ఏం చేస్తున్నారో ప్రజలకు చెబితే చాలన్నారు. కిషోర్ రెడ్డి, జడ్పీటీసీ తిరుమలయ్య, వైస్ ఎంపిపి జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జనార్ధన్ యాదవ్, మండల వైసీపీ అధ్యక్షులు రమణయ్య యాదవ్, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శివయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

విజ్ఞానగిరి ఆధునీకరణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుని ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణంలోని విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఆధునీకరణ పనులను సోమవారం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. మహా మండపం నిర్మాణం, భూసేకరణ పనులను త్వరగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. సుమారు రూ.3కోట్లతో ఈ పనులు చేపట్టినట్లు ఈ సందర్భంగా అంజూరు శ్రీనివాసులు చెప్పారు.

పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం



వంట సామాగ్రిని అందజేస్తున్న కృపాలక్ష్మి

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే సీఎం జగనన్న లక్ష్యమని డిప్యూటి సిఎం నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి అన్నారు. రూ.7లక్షల విలువైన వంట పాత్రలు 80పాఠశాలలకు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా కృపాలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం వంట కార్మికులకు సామాగ్రిని అందజేశారు. ఆమె మట్లాడుతూ విద్య, వైద్య రంగానికి సిఎం పెద్దపీట వేశారన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ప్రభుత్వ బడుల్లో జగనన్న గోరుముద్ద పేరిట విద్యార్థులకు విందు భోజనాలు వడ్డిస్తున్నారన్నారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దారని ఎంపిపి లత బాలాజి అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో మనోజ్‌కుమార్, హెచ్ఎం కోటేశ్వరరావు సర్పంచ్ ధనంజయవర్మ, నాయకులు శేఖర్‌రాజు, శేషాద్రి, ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీవో మోహన్ మురళీ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రేఖ పాల్గొన్నారు.

లైన్‌మ్యాన్ మృతికి నివాళి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: విద్యుత్ షాక్‌తో మృతి చెందిన జూనియర్ లైన్‌మెన్ హరీష్ మృత దేహానికి డిప్యూటి సిఎం నారాయణ స్వామి కుమార్తె కృపాలక్ష్మి నివాళులు అర్పించారు. అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేకు చొరవ తీసుకుంటామన్నారు. ఆమె వెంట నాయకులు కామసాని పద్మనాభరెడ్డి, సర్పంచ్ భారతి, దాము, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్‌రెడ్డి, ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

జవాన్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఆకస్మిక మృతి చెందిన జవాన్ రామ్‌కి కుటుంబ సభ్యులను కృపాలక్ష్మి పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఏటీఎల్ ల్యాబ్‌లకు ప్రదర్శనలు ఎక్కువగా ఉండాలి



ప్రజాశక్తి- నగరి: విద్యార్థులు అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఏటీఎల్)కు సంబంధిత ప్రదర్శనలను భవిష్యత్తులో ఎక్కువగా నిర్వహించాలని స్టేట్ టాస్క్ ఫోర్స్ సభ్యులు మొహమ్మద్ జాకిర్ హుస్సేన్, మోహన్‌సింగ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్‌జీఎస్ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని ల్యాబ్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. ల్యాబ్‌లలోని పరికరాలు వాటికి సంబంధిత రిజిష్టర్లను పరిశీలించారు. ల్యాబ్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమ య్యారు. ల్యాబ్ వినియోగం ఇంకా మెరుగు ప రుచుకోవడానికి తగు సూచనలు ఇచ్చారు. భవిష్యత్ కార్యక్రమాలలో ఏటీఎల్ ల్యాబ్‌కు సం బందిత ప్రదర్శనలు మెండుగా ఉండాలని సూచించారు. జిల్లా స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆశించారు. పాఠశాలలో హెచ్ఎం పార్వతీ దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స.హ చట్టంపై ఇంత నిర్లక్ష్యమా?



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని జంబువారిపల్లి సచివాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును అధికారులు ఏర్పాటు చేశారు.అందులో రెండేళ్ల ముందు బదిలీ అయిన ఎంపిడివో విద్యారామ, ఈవోపీఆర్డీ సందీప్‌ల పేర్లు ఇంకా అలానే ఉన్నాయి. ఇప్పటికే వారి పేర్లను మార్చకపోవడంతో ప్రస్తుత అధికారుల తీరు పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి అధికారుల పేర్లతో కూడిన సమగ్ర సమాచారంతో బోర్డు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

క్రికెట్ టోర్నమెంటు విజేతలకు ట్రోఫీ అందజేత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'బీఎంఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంటు' విజేతలకు సోమవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేశారు. తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ సిరాజ్ బాషా ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణ వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధును క్రీడాకారులు కలిశారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ లో గెలుపొందిన కరకంబాడి జట్టు సభ్యులకు రూ.50వేలు, అలాగే రున్నర్స్ గా గెలుపొందిన శ్రీకాళహస్తి ఎస్ఎస్ కె క్లబ్ జట్టుకు రూ.25వేలు చెక్ రూపంలో అందించారు. అదేవిధంగా విజేతలకు ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ ఫరూఖ్, బాలాజీ, నేతాజీ, షరీఫ్ గెలుపొందిన జట్టు సభ్యులు గోవర్ధన్, లోకేష్, హేమంత్, మునీంద్ర, వెంకీ, మహేష్, హేమరాజు సాయికుమార్... రన్నర్స్ జట్టు సభ్యులు మునీశ్వర్ రెడ్డి, ప్రసాద్, అఖిల్, మధు, నాగ రాయల్, భాస్కర్ గౌడ్, శివసాయి, హేమచంద్ర పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేయండి

- కలెక్టర్ కు ఎమ్మెల్యే వినతి

ప్రజాశక్తి - గూడూరు టౌన్: అర్హత కలిగి ఏళ్ల తరబడి అనుభవంలో ఉన్న చిన్న, సన్నకారు రైతులకు అసైన్ మెంట్ భూములకు సంబంధించి పట్టాలు మంజూరు చేయాలని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు సోమవారం కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ పరిధిలో 4000 ఎకరాలు అసైన్ మెంట్ భూమిని గుర్తించినా నేటికీ అర్హులకు అందని ద్రాక్షగానే ఉందన్నారు. వెంటనే అనుభవంలో ఉన్నవారికి పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. పరిష్కృతంగా ఉన్న నియోజకవర్గ సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యేకు భరోసా ఇచ్చారు.

ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్: తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం చింతగుంట పంచాయతీలోని గుండ్లసముద్రం ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సోమవారం మండల మెజిస్ట్రేట్, తహశీల్దారు పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మానవ హక్కులపై ఆ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సమస్యలను తెలుసుకుని పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు పి కోటేశ్వరరావు, అడువయ్య, చింతకుంట సచివాలయ సిబ్బంది అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రీ-రిపబ్లిక్ డే పెరేడ్ కు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - క్యాంపస్ : దేశంలో జాతీయ స్థాయిలో జనవరి 26వ తేదీన నిర్వహించే పెరేడ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం తరపున ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి వాలంటీర్స్ హీనా ఫాతిమ (యూనిట్ -7), తెహిత కృష్ణ (యూనిట్ -15), సాయి నేహా (యూనిట్-11) ప్రీ -ఆర్డీ కి ఎంపికయ్యారని ఎన్ఎస్ఎస్ కో -ఆర్డినేటర్ ఆచార్య ఎమ్.విద్యావతి సోమవారం పేర్కొన్నారు. నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు విజయవాడ కెఎల్ యూనివర్సిటీలో నిర్వహించే వెస్ట్ జోన్ ప్రీ-ఆర్డీ క్యాంపునకు ఎంపికైన వాలంటీర్స్‌తో పాటు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కంటింజెంట్ లీడర్‌గా ఎన్ఎస్ఎస్ యూనిట్ -8 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా కె స్వాతి ఎంపికై ఏపి వాలంటీర్సు కో ఆర్డినేట్ చేయడానికి వెళుతున్నారన్నారు. ఈ సందర్భంగా వీసి ఆచార్య డి భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజని, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ పి మాధవి, డి యువశ్రీ, ఎమ్ పద్మావతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కు అభినందనలు తెలిపారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయండి

- పిసిసి అధ్యక్షులు రుద్రరాజు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయి నుండి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పోరాటాలు చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిలుపునిచ్చారు. సోమవారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో పీసీసీ నూతన కార్యవర్గ ఆహ్వాన కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గౌడపేర చిట్టి బాబుకు పీసీసీ అధ్యక్షుడు గుర్తింపు కార్డును అందజేసి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాలకు పోటీ చేయబోతుందని విజయమే లక్ష్యంగా పిసిసి నూతన కార్యవర్గం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పైన, జాబ్ క్యాలెండర్ కోసం వర్షాభావ పరిస్థితుల్లో రైతులు ఎదుర్కొంటున్న కరువు కష్టాల గురించి, పంచాయతీల నిధుల మళ్లింపు, ఉద్యోగుల ఓపిఎస్ డిమాండ్ల సాధన కోసం ఎక్కడికక్కడ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.

నల్లగంగమ్మకు రూ.50వేలు విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని బహదూర్ పేట తెట్టు వద్ద వెలసిన నల్ల గంగమ్మ అమ్మవారి వెండి కవచం తయారీకి భాస్కరపేటకు చెందిన చంద్రయ్య కుమారుడు సజ్జా అవినాష్ అనే భక్తుడు సోమవారం రూ.50,105లు విరాళంగా అందించారు. ఆలయ కమిటీ అధ్యక్షుల కంఠా రమేష్ ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, అనిల్, యాదగిరి, సుధాకర్, పూజారి గుణ, కుప్పయ్య పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్సులో ఆయుధపూజ, రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి కపిలతీర్థం సమీపంలోని టాస్క్ ఫోర్సు కార్యాలయంలో సోమవారం ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. ఎర్రచందనం పరిరక్షణలో భాగంగా ఉపయోగించే ఆయుధాలు, వాహనాలకు, పోలీసుస్టేషన్, కార్యాలయానికి పూజలు చేశారు. గన్‌లు, తుపాకులు నిల్వ ఉంచే స్టోర్ రూమ్ లో దుర్గామాతకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా టాస్క్ ఫోర్స్ సిబ్బంది రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న సిబ్బందిని ఎస్పీ చక్రవర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచుబాబు, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

వైసిపి యువకులు పరస్పర దాడులు



గాయపడ్డ సర్పంచ్ కుమారుడు అబూ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: వైసిపికి చెందిన ఇరువర్గాలు పరస్పర దాడులు చేసుకొని ఆసుపత్రిలో చేరిన సంఘ టన సోమవారం మండలంలోని ఎం.నాశంపల్లి దళిత వాడలో జరిగింది. ముక్కళత్తూరు పంచాయతీ సర్పంచ్ అనీలా కుమారుడు అబూకు, నాశంపల్లి దళితవాడకు చెందిన వేణుగోపాల్‌కు గత కొన్నేల్లుగా మనస్పర్థాలు ఉన్నాయి. ఇరువురు వైసిపిలోనే కొనసాగుతున్నారు. ప్రభుత్వ పథకాలు వేణు కుటుంబానికి అందకూడదని వలంటీర్ గుణశేఖర్‌ను ఆదేశించాడు. ఈ విషయంగా వేణు పథకాలు ఎందుకు ఇవ్వలేదని నిలదీశాడు. వలం టీర్ విషయాన్ని సర్పంచ్ కుమారుడు అబూకు తెలియ జేశాడు. దీంతో అబూ, వలంటీర్ గుణశేఖర్‌లు కలసి వేణు, అదే గ్రామంలో ఉంటున్న హేమంత్‌లపై దాడికి పాల్పడ్డారు. దాడి విషయాన్ని హేమంత్ గంగాధర నెల్లూరు దళితవాడలోని తమ బంధువులకు, స్నేహి తులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. ఆగ్రహంలో హేమంత్ బంధువులు అబూ వర్గంపై దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలతో ఇరువర్గాలు చిత్తూరు ఆసుపత్రికి చేరారు. సంఘటనపై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదులు అందనట్లు తెలిపారు.

పేదల ఆరోగ్యానికి ప్రత్యేక చొరవ



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పేదలకు ఆరోగ్యానికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని తగ్గువారిపల్లి పంచాయతీలో సర్పంచ్ వాణిప్రియ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని పరిశీలించిన రామచంద్రారెడ్డి మాటాడుతూ గ్రామ స్థాయిలో ప్రజలకు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించినందుకు సిఎంకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి అమరావతి, వైస్ ఎంపిపి ఎంపీపీ సిరీస్, ఇన్చార్జ్ తహశీల్దార్ అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, నాయకులు చానుబాషా, సిబ్బంది పాల్గొన్నారు.

'స్పందన' సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: స్పందనలో ఇచ్చిన అర్జిలను వెంటనే పరిష్కరిస్తామని తహశీల్దార్ బెన్నురాజు తెలిపారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ప్రజల నుంచి 22 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. సమస్యలను పరిష్కరించేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తహశీల్దార్ వివరించారు.

టిడిపిని ఆదరించండి



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: రాబోవు ఎన్నికల్లో టిడిపి ఆదరించి ఓట్లేసి గెలిపించాలని చిత్తూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని రామానాయుడు పల్లి హరిజనవాడలో మీ ఇంటికి మీ థామస్ కార్యక్రమాన్ని నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటి అధ్యక్షుడు మురళీశ్వర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిట్టిరెడ్డి, దీపక్‌నాయుడు, ప్రకాష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

నవోదయ దరఖాస్తుల గడువు పొడిగింపు

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ స్థాయిలో జవహర్ నవోదయ విద్యాలయల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతి, 11వ తరగతి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుకు చివరి గడువు నవంబర్ 7వ తేదీ వరకు ఉంటుందని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ యన్.విశ్వ నాథ్ రెడ్డి తెలిపారు. 9వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని,11వ తరగతి కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. పై తరగతులకు దరఖాస్తు చేసుకునేందుకు 2023 - 24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న బాల, బాలికలు అర్హులని తెలిపారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2009 మే 1 నుంచి 2011 జూలై 31 మధ్య జన్మించిన వారై ఉండాలని, ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2007 జూన్ 1 నుండి 2009 జూలై 31 మధ్యన జన్మించిన వారై ఉండాలని,పరీక్షా తేదీ 10 ఫిబ్రవరి 2024న ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 8688888802 , 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

బ్యాంకులు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి

ప్రజాశక్తి -రేణిగుంట : రైతులకు బ్యాంకులు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని రాష్ట్ర చిన్న సన్నకారు సంఘం అధ్యక్షుడు పూల వెంకటాద్రి యాదవ్ కోరారు. రాష్ట్ర చిన్న సన్నకారు సంఘం అధ్యక్షుడు పూల వెంకటాద్రి యాదవ్ ఆధ్వర్యంలో రైతులు కలెక్టరేట్ చేరుకొని స్పందనలో వినతి పత్రం సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా పూల వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు తక్షణం రుణాలు మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా కౌలు రైతులు చిన్న సన్నకారు రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయలు తక్షణ రుణ సదుపాయం కింద అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ సదుపాయం ఏర్పాటు చేయాలని రైతులతో కలిసి జిల్లా పాలన అధికారికి వినతిపత్రం సమర్పించామన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలం జంగాలపల్లిలో నూతనంగా నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్రరెడ్డి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులందరూ గ్రామంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం కావాలని పవిత్ర రెడ్డి కి తెలిపారు. స్పందించి ఎమ్మెల్యేకి తెలియజేసి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల వైసిపి ఇన్చార్జి గున్నేరి కిషోర్ రెడ్డి, సర్పంచ్ నారాయణ, రాయల్, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, శేషాచలం పాల్గొన్నారు.